క్లుప్తంగా

జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు



కలెక్టర్ ప్రశాంతికి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేస్తున్న తూర్పు కాపు సంఘ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: తూర్పుకాపులకు ఎప్పటి నుంచో సమస్యగా ఉన్న ఓబీసీ సర్టిఫికెట్ ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని తూర్పు కాపు సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. శుక్రవారం భీమవరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తూర్పుకాపు విద్య విజ్ఞాన అభివృద్ధి సంఘం అధ్యక్షులు లోపింటి చిరంజీవి మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు ఇచ్చిన ఆర్డినెన్స్‌ను ఇంప్లిమెంటేషన్ చేస్తూ మైగ్రేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఓబీసీ సర్టిఫికెట్ తీసుకునే విధంగా ఆర్డినెన్స్ జారీ చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాట్నూరి శ్రీనివాస్, పిల్లా సత్తిబాబు, గెద్దా అప్పారావు, కరుమొజ్జు సత్యనారాయణ, చీరా సత్తిబాబు పాల్గొన్నారు.

వైభవంగా చండీహోమం



చండీహోమంలో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో నెలవారీ జరిగే పూజల్లో భాగంగా భాద్రపద మాసం శుక్రవారం సందర్భంగా ఆలయంలో చండీహోమం నిర్వహించారు. మారేపల్లి పేరిశాస్త్రి బ్రహ్మత్వంలో ఈ హోమంలో 23 మంది దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యార్ల సూర్యనారాయణ పాల్గొన్నారు.

వాసవీ మాతను దర్శించుకున్న న్యాయమూర్తులు



పెనుగొండ వాసవీ ఆలయంలో వేద ఆశీర్వచనం పొందుతున్న న్యాయమూర్తులు

పెనుగొండ: పెనుగొండలో ప్రసిద్ధి గాంచిన శ్రీనగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యక పరమేశ్వరి ఆలయాన్ని న్యాయమూర్తులు సందర్శించి నగరేశ్వర స్వామికి అమ్మవార్లు మహిషాసురమర్దనీ, వాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఏలూరు పస్టక్లాస్ న్యాయమూర్తి జి రామ్‌గోపాల్, 4వ అదనపు జడ్జి బి సత్యవతిలు, తణుకు చెందిన నాగ రంజిత్‌కుమార్ లుకు ఆలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు.

ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో వరల్డ్ హార్ట్ డే



విజేతలతో కళాశాల ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి అధ్యాపకులు

పాలకొల్లు సెంట్రల్: అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జువాలజీ విభాగం, హెల్త్‌కేర్ సెంటర్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఇటీవల గుండె నొప్పులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. గుండెకు సంబంధించి సమస్యలు ఉన్నవారు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. రోటరీ క్లబ్ నిర్వహించిన క్విజ్ కాంపిటేషన్, వక్తృత్వ పోటీల్లో అంతరిక్ష యానంలో నా దేశం అనే పాత్రపై తమ విద్యార్థులు మురళి కళ్యాణ్, విజయ్‌కుమార్, భానుశ్రీలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ, అధ్యాపకులు విజేతలను అభినందించారు.

నేడు కొంతేరులో జగనన్న ఆరోగ్య సురక్ష

యలమంచిలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం కొంతేరు గ్రామంలో పాలకొల్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ప్రారంభిస్తారని పార్టీ కార్యాలయ సిబ్బంది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు యలమంచిలి మండలంలోని కొంతేరు గ్రామంలోను, 11 గంటలకు పాలకొల్లు మండలంలోని ఆగర్రులోను, 12 గంటలకు పాలకొల్లు పట్టణంలో ఈ కార్యక్రమం ఉంటుందని వివరించారు.

పోడూరులో..

పోడూరు: పోడూరు పీహెచ్‌సీ వద్ద శనివారం ఉదయం 10గంటలకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ డి.సుహాసిని తెలిపారు.

పేదల ఆర్థిక పరిపుష్టి కోసమే సంక్షేమ పథకాలు

ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి

నరసాపురం: పేదవాళ్లు ఆర్థికంగా నిలదొక్కుకుని వారు ఆర్థిక పరిపుష్టిని సాధించడానికే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివిధ రూపాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం నియోజకవర్గానికి సంబంధించి ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏటా రూ.10 వేలు చొప్పున ఇచ్చే వైఎస్సార్ వాహన మిత్ర 5వ విడత కార్యక్రమాన్ని పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో శుక్రవారం ముదునూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదో విడతలో నరసాపురం నియోజకవర్గంలో వాహనమిత్ర పథకంలో భాగంగా 847మంది లబ్ధిదారులకు రూ.95 లక్షలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఐదు విడతల్లో మొత్తంగా ఒక్క నరసాపురం నియోజకవర్గంలోనే రూ.4.17 కోట్లు అందించడం జరిగిందని చెప్పారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లు వారి వాహనాలు మరమ్మతులు చేసుకోవడం లాంటి వాటికి ఈ డబ్బులు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి ఆలోచన చేశారని పేర్కొన్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని అమల్లోకి తెచ్చినా పేదలు, మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకెళ్లిందని ముదునూరి చెప్పారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు రూ.95 లక్షల నమూనా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం పాల్గొన్నారు.

రాష్ట్రంలో పేదల ప్రభుత్వం నడుస్తుంది

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిదని, రాష్ట్రంలో పేదల ప్రభుత్వం నడుస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లు వాహన మిత్ర చెక్కును అందించారు. 922 మందికి గానూ రూ.92.20 లక్షల చెక్కును అందించారు. ఆటోపై ఆధారపడి ఎక్కువగా బీసీ ఎస్సీలకు చెందిన యువత జీవనం సాగిస్తుందన్నారు. వీరందరికీ అండగా ఉండడానికే సీఎం జగన్ వాహన మిత్ర సంక్షేమ పథకాన్ని అమలు చేశారన్నారు. కష్టాల కడలి కరోనా సమయంలోనూ ఆటో డ్రైవర్లకు అండగా ఉండడానికే ఇబ్బందులు పడినా వాహనమిత్ర నిధులు వారి ఖాతాల్లో జమ చేశారని వివరించారు. త్వరలోనే మార్టేరు కవిటం, వేల్పూరు నత్తా రామేశ్వరం, ఆచంట సిద్ధాంతం రహదారుల నిర్మాణాలు పూర్తవుతాయని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో నాణ్యమైన నిర్మాణాలు చేస్తున్నామన్నారు. దీనికి తార్కాణం పెనుగొండ మార్టేరు రహదారి అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్‌లు చిల్లే లావణ్య, వెలగల వెంకట రమణ, ఎంపీపీలు కేవీఎన్ నారాయణ రెడ్డి(వాసు), సబ్బితి సుమంగళి, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, కర్రి గౌరి సుభాషిణి, మండల కన్వీనర్లు పిల్లి నాగన్న, జక్కంశెట్టి చంటి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, పార్టీ నాయకులు పోడూరి రామయ్య, జక్కంశెట్టి చంటి, సుంకర సీతారామ్, రమేష్, బుర్రా రవికుమార్, పూరెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు సంక్షేమ ఫలాలు వివరించాలి

పాలకొల్లు అర్బన్: ఆటోవాలా వాణి వైఎస్సార్ సీపీకి ఎంతో బలమని, ప్రయాణికులకు సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ ఫలాలు వివరించి పార్టీకి అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం వాహన మిత్ర నగదు ఆటో డ్రైవర్ల ఖాతాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జమ చేసిన సందర్భంగా నిర్వహించిన సభలో గుడాల గోపి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారని గుడాల గోపి అన్నారు. కోవిడ్ కాలంలో ఆర్థిక సంక్షోభం ఎదురైనా సంక్షేమ ఫథకాలు ఆగకుండా పేదలను ఆదుకున్నారన్నారు. వాహన మిత్ర పథకంలో ప్రతీ ఆటో డ్రైవర్‌కి రూ.50 వేలు ప్రయోజనం కల్పించారన్నారు. ఆటో డ్రైవర్లంతా తనకు అన్నదమ్ములాంటి వారని వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ముందుగా పట్టణంలోన ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. గాంధీబొమ్మల సెంటర్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పట్టణ, మండల కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం.మైఖేల్‌రాజు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ మోర్త గిరీష్, పెద గోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కొండేటి రవి, ఏఎంపీవి ఎస్ఎల్ఎస్ లక్ష్మి, ఆటోయూనియన్ నాయకులు జేమ్స్, ఐజాక్, హేమంత్, వెంకట్, ఆనంద్, శ్రీధర్, నగేష్, రామకృష్ణ, చంటి, మహేష్, ప్రసాద్, సురేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.



నరసాపురం: వాహన మిత్ర చెక్కును ఆటో డ్రైవర్లకు అందిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



పెనుగొండ: తూర్పుపాలెంలో ఆటో డ్రైవర్లుకు వాహన మిత్ర చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పాలకొల్లు అర్బన్: లయన్స్ కమ్యూనిటీ హాలులో ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర నమూనా చెక్కును అందజేస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

అర్హులకు మరింత సంక్షేమం



తూర్పుపాలెంలో దివ్యాంగులకు వాహనాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రానున్న రోజుల్లో రాష్ట్రంలో అర్హులకు మరింత సంక్షేమం అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళిక రూపొందిస్తున్నరని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం పోడూరు మండలంలోని దివ్యాంగకులకు ట్రై మోటార్ సైకిళ్లను తూర్పుపాలెంలో అందించారు. నాలుగున్నర సంవత్సరాల్లో దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమాన్ని అందించి పేద ప్రజల మనస్సును సీఎం జగన్ పొందరాన్నారు. పారదర్శకంగా అన్ని వర్గాలకు న్యాయం చేసారన్నారు. ప్రతిపక్షం ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజల మద్దతు సీఎం జగన్‌కే ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, మండల కన్వీనరు పిల్లి నాగన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, పెనుగొండ వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, జక్కంశెట్టి శ్రీను, రమేష్, పాలసత్తి రాజా, ఎస్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతను చాటుతాయి

పండుగలు ఐక్యతను చాటుతాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం వడలిలోని కాపుల రామాలయం వద్ద విఘ్నేశ్వర స్వామి అన్న సమారాధనలో పాల్గొన్నారు.

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

నరసాపురం: గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెల్లరేషన్ కార్డు దారులైన ప్రతీ కుటుంబానికి రూ.2 నుంచి రూ.3 లక్షలు వరకూ వివిధ రూపాల్లో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి వారికి లబ్ధి చేకూర్చారని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రజలకు వివరించారు. నరసాపురం పట్టణంలోని 3వ వార్డులో శుక్రవారం ముదునూరి గడపగడపకు మన ప్రభుత్వం రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రతి కుటుంబాన్ని పలకరించిన ఆయన వారి కష్టసుఖాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ కరోనా కష్టంతో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేశామని చెప్పారు. సంక్షేమంతో పాటుగా అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఒక్క నరసాపురం నియోజకవర్గంలోనే రూ.3,300 కోట్ల అభివృద్ధి పనులకు స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంకురార్పణ చేశారన్నారు. వశిష్ట వంతెన, ఫిషింగ్ హార్బర్ వంటి కీలక ప్రాజెక్ట్‌లను పూర్తి చేయబోతున్నామని చెప్పారు. వార్డులో రూ.16.81 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.19 లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, స్థానిక వార్డు కౌన్సిలర్ బొంతు రాజశేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, కౌన్సిలర్లు వైకేఎస్, కేసరి గంగరాజు, కావలి నాని, పతివాడ మార్కెండేయులు, సిర్రా కాంతమ్మ, పార్టీ నేతలు పట్టణ మహిళా అధ్యక్షురాలు కాగిత సత్యవాణి, వల్లభాని శేఖర్, నేతల జయరాజు తదితరులు పాల్గొన్నారు.



3వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

మాడభూషి కృష్ణప్రసాద్‌కు సత్కారం

పాలకొల్లు సెంట్రల్: ప్రముఖ రచయిత మాడభూషి కృష్ణప్రసాద్ నడిచే గ్రంథాలయమని పాత్రికేయులు దూసనపూడి సోమసుందర్ అన్నారు. గురువారం రాత్రి కోడిగట్టు సరస్వతి శిశుమందిర్ నందు రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో సాహితీ సభ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోమసుందర్ మాట్లాడుతూ ఇటీవల కృష్ణప్రసాద్ రచించిన హిస్టరీ ఆఫ్ ఇండియన్ జర్నలిజం పుస్తకాన్ని పాట్నాలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి సురేష్ రామ్ ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్‌తో పాటు రాజేంద్రప్రసాద్, సోమసుందర్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు, యర్రంశెట్టి వెంకటరత్నం, నవతా భాస్కరరావు, జె జయదుర్గారావు, మామిడిశెట్టి శ్రీనివాసరావు, వై. ప్రభాకరశాస్త్రి, చేగొండి రంగారావు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

నరసాపురం: ఆపద సమయంలో మరొకరి ప్రాణాలు నిలబెట్టే రక్తదానం చాలా గొప్ప విషయమని నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏఓ ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రెడ్‌క్రాస్, బీజీబీఎస్ మహిళా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ సంస్థలకు చెందిన పలువురు రక్తదానం చేశారు. బీజీబీఎస్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.రజనీ, వలంటీర్లు సేవలు అందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి యనుముల సతీష్ ఆధ్వర్యంలో రక్త సేకరణ చేశారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థునులు రక్తదానం చేశారు. కళాశాల సీపీడీసీ సెక్రటరీ గాదె జనార్ధన గుప్త మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడంలో విద్యార్థులు ఎప్పుడూ ముందుండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, నోబుల్ రాజ్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అన్నపూర్ణ, జోనల్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఎస్.కామేశ్వరరావు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా రోటరీ క్లబ్ మాసోత్సవాలు



డ్యాన్స్ పోటీల్లో విజేతలతో రోటరీ క్లబ్ గవర్నర్, సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: జీవితంలో ఏ సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని రోటరీ జిల్లా గవర్నర్ రావూరి సుబ్బారావు తెలిపారు. గురువారం రాత్రి స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాలు నందు జరిగిన రోటరీ క్లబ్ మాసోత్సవాల కార్యక్రమంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేది అంతర్జాతీయ సేవా సంస్థని అన్నారు. 210 దేశాల్లో ఈ క్లబ్ విస్తరించి ఉందన్నారు. ప్రపంచంలో పోలియో నిర్మూలించడంలో రోటరీ క్లబ్ ప్రత్యేక పాత్ర పోషించిందన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ క్లబ్ ముందంజలో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నెల రోజు ల నుంచి మెమెరీ టెస్ట్, స్కిప్పింగ్, వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, క్విజ్, చదరంగం, డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 350 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్లబ్ అధ్యక్షులు పెనుమాక రామ్మోహనరావు, సెక్రటరీ రావాడ సతీష్, అసిస్టెంట్ గవర్నర్ యిమ్మిడి రాజేష్, యూత్ డైరెక్టర్ మద్దాల వాసు, సభ్యులు చందక రాము, కఠారి నాగేంద్రకుమార్, కావలి నగేష్, కానూరి ప్రభాకరరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల షెడ్యూల్

యలమంచిలి: మండలంలోని గ్రామాలలో ఈ నెల 30న నుంచి వచ్చే నెల 30న వరకు జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి తెలిపారు. గ్రామాల వారీగా తేదీలతో సభల షెడ్యూల్‌ను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ నెల 30న కొంతేరు గ్రామంలోని హైస్కూల్‌లోను, అక్టోబర్ 3న అడవిపాలెంలో గ్రామ సచివాలయం వద్ద, 4న బాడవ గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద, 6న పెనుమర్రు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద, 7న ఏనుగువానిలంక హైస్కూల్‌లోను, 9న శిరగాలపల్లిలో గ్రామ సచివాలయం వద్ద, 10న అబ్బిరాజుపాలెంలో గ్రామ సచివాలయం వద్ద, 11న బూరుగుపల్లిలో గ్రామ సచివాలయం వద్ద, 12న గుంపర్రులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద, 13న కట్టుపాలెంలో గ్రామ సచివాలయం వద్ద, 16న కాంబొట్లపాలెంలో గ్రామ సచివాలయం వద్ద, 17న ఆర్యపేటలో గ్రామ సచివాలయం వద్ద, 18న చించినాడలో హైస్కూల్ వద్ద, 19న కలగంపూడిలో కల్యాణ మండపం వద్ద, 21న కాజ పడమరలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద, 25న కనకాయలంకలో గ్రామ సచివాలయం వద్ద, 26న ఇలపకుర్రులో హైస్కూల్ వద్ద, 28న నారినమెరకలో గ్రామ సచివాలయం వద్ద, 30నన మట్లపాలెంలో హైస్కూల్ వద్ద గ్రామ సభలు నిర్వహిస్తామని ఆయన వివరించారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: మండలంలోని శనివారం నుంచి అక్టోబర్ 25 వరకు గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పక్కాగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఒక బృందానికి ఎంపీడీఓతో పాటు డిప్యూటీ తహసీల్దార్, వ్యవసాయాధికారి, ఎంఈఓ, ఇద్దరు డాక్టర్లు ఉండగా, మరో బృందంలో తహసీల్దార్, ఈఓపీఆర్డీ, హౌసింగ్ ఏఈ, సీడీపీఓ, మరో ఇద్దరు డాక్టర్లతో కూడిన బృందాలు దిశానిర్దేశం చేయనున్నాయి.ఈ నెల 30న రామన్నపాలెం1, 3న జగన్నాథపురం, 4న మొగల్తూరు2, 5న కొత్తోట, 6న కొత్తపాలెం, 7న పేరుపాలెం నార్త్, 9న రామన్నపాలెం 2, 10న కేపీ పాలెం సౌత్, 11న శేరేపాలెం, 12న పేరుపాలెం సౌత్2, 13న మొగల్తూరు 4, 16న పేరుపాలెం సౌత్1, 17న మొగల్తూరు 3, 18న కాళీపట్నం పడమర, 19న ముత్యాలపల్లి, 20న పాతపాడు, 21న మోడి, 24న కెపిపాలెం నార్త్, 25న కాళీపట్నం తూర్పులో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నరసాపురం రూరల్: ఇటీవల శృంగవృక్షం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్లలో నరసాపురం మండలం తూర్పుతాళ్ల హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో జరిగే హాకీ పోటీలకు ఎంపికైనట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం తూర్పుతాళ్ల హైస్కూల్ ఆవరణలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు అడపా రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీల్లో అండర్ 14 హాకీ సెలక్షన్లలో నామన గణేష్ అనే క్రీడాకారుడు, అండర్ 17 హాకీ సెలక్షన్లలో కాటం చిన్ని అనే క్రీడాకారులు ఇద్దరు ఎంపికయ్యారన్నారు. కార్యక్రమంలో స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి వెంకటముత్యాలరావు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు, వ్యాయామోపాధ్యాయులను అభినందించారు.

అందరికీ వైద్య సేవలను అందించడమే లక్ష్యం

నరసాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేతో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అవసరం అనుకునే వారిని గుర్తిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని నరసాపురం మండలంలోని సీతారాంపురం సౌత్ గ్రామ సర్పంచ్ నల్లి వెంకటేశ్వరరావు అన్నారు. గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆయన పీహెచ్‌సీ వైద్యుడు రంజిత్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. సీతారాంపురం సౌత్ గ్రామంలో అక్టోబరు 18న గ్రామంలో జరిగే మెగా హెల్త్‌క్యాంపుకు హాజరు కావాలని వైద్యులు రంజిత్‌కుమార్ తెలిపారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: జగనన్న సురక్ష శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని డాక్టర్ నరేంద్ర కోరారు. శుక్రవారం ముత్యాలపల్లి సచివాలయంలో వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి నుంచి అక్టోబర్ 30 వరుకు ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష క్యాంప్‌లు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో సర్వే చేయడం పూర్తయ్యిందని, గుర్తించిన రోగులు ఆయా శిబిరాల్లోని వైద్యసేవలు పొందేలా ఏఎన్ఎం, ఆశా వర్కర్, ఆరోగ్య సిబ్బంది సహకరించాలని సూచించారు. ఈస మావేశంలో గ్రామ కార్యదర్శి హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.అలాగే శుక్రవారం రామన్నపాలెం గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు.